# ముందుమాట

ప్యాట్రిక్ ఓ.కొన్నార్ గారు సంకలనం చేసిన సంఘస్థాపన మరియు తర్ఫీదు సూచనల (గైడ్‌లైన్స్) సంపుటిని నేను అభినందిస్తున్నాను. కట్టలకొద్దీ ఉన్న ఈ అంశానికి సంబంధించిన సమాచారములు, పాఠ్యాంశములలో అవసరంలేని వాటిని తీసివేసి శ్రేష్టమైన వాటిని ఏరుకొని వాటిని క్రమపద్ధతిలో అమర్చి మనకు అందిచండంలో ఆయనపడిన ఓర్పుతో కూడిన పట్టుదల కనబడుతున్నది. అంశములను ప్రయోజనకరమైన రీతిలో సంకలనం చేస్తున్నప్పుడు నేను మరచిపోయిన అనేకమైన పోగొట్టుకొనిన మంచిముత్యాలను ఎన్నిటినో ఆయన వెలికితీసారు. అంతేకాక ఒక ప్రక్క క్రైస్తవ నాయకులకు తర్ఫీదునిస్తూ ప్రస్తుతము ఆయన నిమగ్నమైయున్న సంఘస్థాపనా క్షేత్రములో నుండి సరికొత్త అభిప్రాయములను ధృక్పథములను ఆయన మనకు అందిస్తున్నారు.

చాలా యేళ్ళుగా నేను సలహాలనిస్తూ నడిపిస్తున్న అనేకమంది మిషనరీలలో నేను వారికి బోధించిన దానిని చక్కగా అమలుపర్చినవారిలో ప్యాట్రిక్‌గారు ఒకరు. అయితే ఆయన గ్రుడ్డిగా అమలుచేయలేదు. కొన్ని సంవత్సరాలుగా ఆయన ఈ గైడ్‌లైన్స్‌ను నిర్లక్ష్యం చేయబడిన పశ్చిమ హొండూరాస్‌లోని గ్రామ ప్రాంతాల్లో ఉపయోగిస్తున్నారు. తద్వారా అచ్చట అనేక ప్రాంతాల్లో ఆరోగ్యకరమైన సంఘస్థాపన ఉద్యమాలు జనించునట్లు ప్రభువు చేశారు.

నా యొక్క వ్రాతలు మరియు సహేతుక విమర్శలతో కూడిన ఈ సంకలనాన్ని ప్యాట్రిక్‌గారు మొదట నాకు పంపినప్పుడు; ఒకప్పుడు నేను బోధించి, తర్వాతి కాలంలో నేను ధృఢపర్చని కొన్ని సిద్ధాంత వాదాలుంటాయేమోనని కొంచెం భయపడ్డాను. కాని, నాకు ఊరట కల్గిస్తూ ఆయన వాటిని బాగానే వడపోశారు. దీనిలో ఆయన స్థానం కల్పించిన గైడ్‌లైన్స్‌ను ఎక్కడ అన్వయించినా నా ప్రజలు సువార్తకు చక్కగా స్పందిస్తారు.

కొంతమంది పాఠకులు మరింత వివరణాత్మకమైన పద్ధతుల కోసం ఎదురుచూడవచ్చు కాని వివరణాత్మకమైన పద్ధతులు ఒక స్థలంలో పని చేసినంతగా మరొక స్థలంలో పని చేయవు అని ఇన్ని సంవత్సరాల నా అనుభవం చెబుతున్నది. మిషన్ వ్యూహకర్తలు కొన్నిసార్లు ఇతర సంస్కృతులలోని కఠిన నియమాలను దిగుమతి చేసుకొనునట్లుగా సంఘస్థాపకులను ప్రేరేపించుట వలన వారి శక్తి సామర్థ్యాలను నిర్వీర్యం చేస్తున్నారు.

గతించిన సంవత్సరాలన్నిటిలో నా రచనా వ్యాసంగంలో నాకెంతో సహకరించిన నా స్నేహితుడు, నా జత పని వాడైన గేలెన్ కుర్రా యొక్క ఎడిటింగ్ మరియు కోచింగ్‌ను నేను గుర్తిస్తున్నాను. నేను తొందరపడి వెలిబుచ్చిన అభిప్రాయాలనెన్నిటినో నేను సరిదిద్దుకొనుటకు ఆయన జ్ఞానయుక్తంగా ఎన్నో విమర్శలు, సలహాలనిచ్చారు. థాంక్ యూ గేలెన్.

నిర్లక్ష్యం చేయబడిన క్షేత్రాలలో మన ప్రభువును, రక్షకుడునైన యేసు క్రీస్తు యొక్క రాజ్యమును మీరు వ్యాపింపచేయుచుండగా; మందలను విస్తరింపజేయుటకును మరియు నాయకులను లేపుటకును బైబిల్ సిద్ధాంతయుక్తమైన ఈ గైడ్‌లైన్స్‌ను మీలో అనేకులు అన్వయించుకొనుటకు సంసిద్ధులను చేయునట్లుగా నేను సర్వశక్తుణ్ణి ప్రార్థిస్తున్నాను.

**జార్జి పేటర్‌సన్,**
**సెబ్రింగ్, ఫ్లోరిడా.**

# ప్రశంసలు

నయాగర ఫాల్స్ అను ప్రాంతమునకు ఒక తాడు ద్వారా సేవ విధానములో ఎలా చేరుకోవాలో తెలియజేసినారు. స్వతంత్రంగా దేశీయమైన సంఘాలు ఏవిధంగా కట్టవచ్చునో, దానికి కావలసిన సూత్రములను తెలియజేసిరి. దాని ద్వారా సంఘములు పునరుత్పత్తి కావించబడును. అటువంటి గొప్ప పనిని పాట్రిక్ ఓకొన్నర్ గారు సాధించిరి.

Gene Daniels

దేశీయ సంఘముల పరిశోధన – గ్రంథకర్త

బలమైన, ఆరోగ్యకరమైన, ఎదుగుదల కల సంఘములు నిర్మించుటకు అనేక వేల సంఘ కాపరులకు బహుగా ఉపయోగపడే "సహాయ మార్గదర్శిని" ఓకొన్నర్ గారు సిద్ధపరచి మనకు అందించినారు.

Geoff Tannicliffe

ప్రపంచ సౌవార్తిక అనుసంధము, ఇంటర్నేషనల్ డైరెక్టర్

సువార్త పని యొక్క ఖర్చు పెరుగుచున్నది. ఉత్తర అమెరికా నుండి వెళ్ళే అంతర్జాతీయ సేవకులు తరిగిపోవుచున్నారు. మన యొక్క వనరులను సరిగా ఉపయోగించి సేవకు వాడవలసిన రోజు ఉందంటే అది ఈ రోజే. ఈ విధంగా చేయుటకు "పునరుత్పాదక కాపరత్వ తర్ఫీదు" అనే పుస్తకము మనకు సహాయపడును.

Paul Seger

అంతర్జాతీయ బిబిలికల్ మినిస్ట్రీస్ జనరల్ డైరెక్టర్

ప్యాటర్సన్ గారి జీవితంలో నుండి నేను నేర్చుకొని బైబిల్ సూత్రములు బౌద్ధమతములో నుండి వచ్చిన డెబ్బై రెండు కుటుంబముల వారు బలపడుటలో ఎంత ఉపయోగపడినట్లు చూపినాను. గత మూడు సంవత్సరములలో మయన్మార్ మరియు బర్మా దేశములలో ఈ సంఘముల స్థాపనకు దోహదపడినది.

ప్రణాళికా కో–ఆర్డినేటర్ – బర్మా

క్రైస్తవ్యము అనునది ఒకతరం నుండి మరియొక తరమునకు వ్యాపించేది. ఈనాడు ప్రపంచవ్యాప్తంగా ఆత్మీయ నాయకులు అభివృద్ధి చెందవలసిన అవసతర ఎంతైనా ఉంది? "పునరుత్పాదక కాపరత్వ తర్ఫీదు" అను పుస్తకము ద్వారా ఏ సంస్కృతిలోనైన నాయకులను తయారు చేసి వారి ద్వారఆ మిగిలిన తరముల వారికి వ్యాపింపచేయవచ్చును.

Jerry Rueb

పాష్టర్, కార్నర్‌స్టోన్ చర్చి, లాంగ్‌బీచ్, కాలిఫోర్నియా

సంఘస్థాపన పనిలో నిమగ్నమైయున్న ప్రతినాయకుడు / నాయకురాలు "పునరుత్పాదక కాపరత్వ తర్ఫీదు" అను పుస్తకమును తప్పక చదువవలెను, స్థానికంగా అతర్జాతీయంగా ప్రతి పరిస్థితులలో ఉపయోగపడే సూత్రములు అందులో ఇమిడియున్నవి.

Victor Choudharie MD.

నాగపూర్, ఇండియా.

అనేక సంఘములు అభివృద్ధి చెందింపచేసిన నాయకులకు తర్ఫీదునిచ్చుటలో అనుభవము మరియు సేవలో తనకున్న అనుభవ జ్ఞానమును బట్టియు ఒకొన్నార్ గారు తయారు చేసిన ఈ పుస్తకము ద్వారా ఆసక్తి కలిగిన ప్రతి నాయకుని యొక్క తలాంతులు అభివృద్ధి చెందును. ఒక ఉపదేశకునిగా, నాయకునిగా అనేకమందిని తర్ఫీదు చేయుటలో "పునరుత్పాదక కాపరత్వ తర్ఫీదు" ను తప్పక ఉపయోగించెదను.

Mikel Neumann,

ప్రొఫెసర్, వెస్టర్న్ సెమినరీ

అనేక సంవత్సరాలుగా గొప్ప అనుభవము కలిగిన ఇద్దరు దైవజనుల ద్వారా వ్రాయబడిన ఈ పుస్తకము, సంఘస్థాపనకు కావలసిన "బంగారు గని" వంటిది. సంఘస్థాపకునికి లేక నాయకునికి ఉపయోగపడే ఇటువంటి ఆదిమొత్తమైన పుస్తకము ఇంకొకటి ఉండదు.

Rad Zdero

గ్లోబల్ హౌస్ చర్చి మూమెంట్ గ్రంథకర్త

అంతర్జాతీయంగా సంఘ స్థాపకులకు కావలసి, అత్యవసరమైన సూత్రములతోకూడిన సమాచారమును ఓకొన్నార్ గారు మనకందించిరి. ఈ మెటీరియల్‌ను ఉపయోగించి మంగోలీయాలో మొట్టమొదటి దేశీయ సంఘమును స్థాపించితిమి. ఇది చాలా శక్తివంతమైనది, ఉపయోకరమైనది. దీనిని కలిగియుండకుండా ఇంటికి వెళ్ళవద్దు.

Brain Hogan
సంఘస్థాపనకోచ్, యూత్ విత్ ఏ మిషన్

1974వ సంవత్సరములో అటుఇటు తిరుగుచూ హోండూరన్‌లో పనిచేస్తున్న జార్జి, డిన్నీప్యాటర్‌సన్ గారి ఇంటిలోనికి వెళ్ళినాను. ఏవిధమైన తర్ఫీదు, అనుభవములేని నన్ను చేరదీసి బైబిల్‌లో మంచి గొప్ప సత్యములు నేర్పుట ద్వారా నేను శిష్యునిగా అవుట మాత్రమేకాక శిష్యులను తయారుచేసేవానిగా, సంఘస్థాపకునిగా అయినాను. దేవుడు నన్ను ఎక్కడికి నడిపించినా ఈ సూత్రములను వాడుచున్నాను. అవి పనిచేస్తున్నాయి. నన్ను ఎప్పుడు సిగ్గుపరచలేదు.

Johnathan Lewis
ఇంటర్నేషనల్ మిషనరీ ట్రైనింగ్ నెట్‌వర్క్ మిషన్ కమీషన్, అతర్జాతీయ సువార్తీకరణ.

# ఒక కుమార్తె యొక్క సాక్ష్యము

కొన్ని సంవత్సరాల క్రితం నాతండ్రిగారైన జార్జిపేటర్‌సన్‌గారు హోండురాస్‌కి వెళ్ళినప్పుడు ఆదేశం, ముఖ్యంగా పల్లెప్రదేశాలు ఆత్మీయ పంటపండి కోతకు సిద్ధంగా ఉంది. ప్రజలు తమ్మును తాము కేథలిక్కులుగా భావించు కొన్నప్పటికిని, అనేక గ్రామాల్లో బోధకులను ఉంచడానికి కేథలిక్ సంఘానికి తగినంత వనరులు లేవు. అనేక గ్రామస్థులు బోధకుణ్ణి సం॥లో ఒకటి లేక రెండుసార్లు కంటే ఎక్కువసార్లు చూడడం సాధ్యపడేదికాదు. స్థానిక ఇండియన్ల విగ్రహారధిక నమ్మకాలుగాని, లేక కేథలిక్ సంఘ ఆరాధనలుగాని వారి ఆత్మీయ ఆకలిని తీర్చలేక పోయాయి. కనుక వారికి సువార్త తేటగాను, నిజాయితీగాను అందించినప్పుడు వేల కొలది ప్రజలు స్పందించారు.

కుటుంబ యజమానులపై ముఖ్యంగా దృష్టి నుంచి, మా నాన్నగారు బలాంచో మరియు కొలోన్ ప్రాంతాల్లోని పల్లెటూళ్ళలోని గృహాలను దర్శించడం మొదలుపెట్టారు. ప్రజలు సువార్తకు స్పందించినప్పుడువారికి బాప్తీస్మమిచ్చివారిని సంఘంగా భావించివారికి సంఘసంస్కారముల నాచరింపజేసి వారిలో నాయకులను ప్రతిష్టించేవారు. ఆయన బాప్తీస్మమిచ్చిన మొదటి వ్యక్తి అతని యింట్లోనే కత్తితో పొడవబడి చంపబడ్డాడు. అతడు చంపబడడానికి కారణం అతడు క్రీస్తునందు విశ్వసించడమే! అతని అంత్యక్రియల సమయంలో అతని కుటుంబీకులనేకులు క్రీస్తు వైపునకు తిరిగారు మరియు అచ్చట ఒక సంఘం ఏర్పడింది. మా నాన్నగారు ఆగ్రామం నుండి తిరిగి వచ్చినప్పుడు ఆయన మోటారు సైకిల్ సీటుపై నున్న కత్తిగాట్లు నాకింకా గుర్తే! సువార్త నిరోధించబడిందిగాని, **ఆపివేయబడలేదు**.

క్రొత్త సంఘనాయకుల యొక్క శిష్యులను తయారు చేయుటకుగాను పరిశుద్ధుల్ని సన్నద్ధులను చేసే పునరుత్పత్తి విధానమును మా నాన్నగారు ప్రవేశపెట్టారు. ఏదో కొద్ది అక్షరాలు మాత్రమే తెలిసినవారిని లేఖనాలను చదివేవారుగా సిద్ధపర్చడానికి మా నాన్నగారికి తలప్రాణం తోకకి వచ్చేది. ఒక రోజు రైలు బండిలో ప్రయాణిస్తూ చుట్టూ ఉన్న ప్రయాణీకులు ఫొటో నవలలు మరియు బొమ్మల కథల పుస్తకాలు (కామిక్ బుక్స్) చదవడం గమనించారు. అటువంటి పుస్తకాలు సాధారణంగా చదువు తక్కువగా ఉన్న ప్రజలలో వాడబడుతుండేవి. అవంటేవారికి ఆసక్తి ఎక్కువ. ఒక్కసారిగా మాతండ్రిగారిలో వెలుగు ప్రకాశించినట్లయింది. వెంటనే ఆయన పాక్‌టెసైజ్ పుస్తకాలతోనూ, బొమ్మల కథల పుస్తకాలతోను నాయకుల ఇండ్లలోనే వారికి ప్రత్యేక క్లాసులు ప్రారంభించారు. ఈ తర్ఫీదులో ఉన్న నాయకులు వాటిని ఉపయోగించుకొని తమ శిష్యులకు బోధించేవారు. మా తండ్రిగారు పాఠ్యాంశాలను వ్రాసి వాటిని చిత్రకారులకిచ్చి బొమ్మలేయించి పుస్తకాలు తయారు చేయించేవారు. అప్పుడప్పుడు ఆ నాయకులు కూడా సొంతంగా పుస్తకాలు వ్రాసేవారు. పునరుత్పత్తి చేయదగు ఈ విధానంలోని తర్ఫీదులో సంఘాలు సంఖ్యకు మించి విస్తరించాయి, ఇక ఆ ఉద్యమమును ఎవ్వరూ ఆపలేకపోయారు.

హోండూరాస్ ఉత్తర కోస్తాలోని ప్రజలంతా దేవునివైపు తిరుగుతున్న ఆ గొప్ప ఉద్యమం మధ్యన నేను పెరగడం వ్యక్తిగతంగా నా భాగ్యంగా ఎంచుతున్నాను. గొప్ప గొప్ప హోండూరాస్ క్రైస్తవ సేవకుల

నాయకులను ఎరిగియుండడం మరియు సామాన్య విశ్వాసులు తమ సంస్కృతి లోపల మరియు వెలుపట సంఘం వెంబడి సంఘాన్ని కట్టడానికి స్వేచ్ఛను పొందడాన్ని గమనించడం నా అదృష్టం. ఉత్తర హోండూరాస్‌లోని క్రొత్త జనాల మధ్య పరిశుద్ధాత్మ కుమ్మరింపును చూడడం నా భాగ్యంగా ఎంచుచున్నాను. ఆ దృశ్యము ఈనాటికీ సంఘం అంటే ఎలా ఉండగలదో అనే విషయంలో నా ఆశయాల్ని రూపుదిద్దుకోడానికి సహకరిస్తున్నది.

పాశ్చాత్య దేశాల్లోని సంఘం అసాధారణమైన అభివృద్ధిని గతంలో చూచింది, మరలా అది చూడవచ్చును. అయితే పాశ్చాత్య దేశాల్లో అపూర్వంగా సంభవించిన ఇటువంటి సంఘవిస్తరణ మిగిలిన ప్రపంచ దేశాల్లోనూ జరగడానికి ప్రస్తుతము ఇది పరిశుద్ధాత్మ యొక్క సమయమన్నది విశదమే. ప్రారంభ స్థలాలపై అధికారాన్ని మన చేతుల్లో ఉంచుకోవడం కోసం చివరికి పరిశుద్ధాత్మ యొక్క కార్యాలను కూడా ఆటంకపరచడానికి మనం పాశ్చాత్యులం వెనుకాడలేదన్న సత్యం మనల్ని తలదించుకొనేలా చేస్తున్నది. నిరీక్షణ మరియు నూతన పర్చబడిన విశ్వాసం కోసం మనము; పరిశుద్ధాత్మ కుమ్మరింపుతో ఆసక్తియందును, ఆత్మయందలి తీవ్రతయందును నూతనపరచబడిన యౌవన మందను చూస్తూ వాటి నుండి దర్శనమును మరియు ప్రోత్సాహమును పొందాలి.

నూతన నిబంధన సంఘము తీవ్రంగాను, ఊహించని విధంగాను మరియు అడ్డుకోలేని విధంగాను ఎదుగుతూ ఆనాటి లోకానికి తెలియబడిన ప్రపంచమంతటా సంఘ పునరుత్పత్తి చేస్తూ భూలోకాన్ని తల్లక్రిందులు చేసింది. అటువంటి కదిలింపజేసే దేవుని కార్యము; సంఘమేవిధంగా ఉండగలదో, ఏమి చేయగలదో అనే విషయాల్ని పరిశుద్ధాత్మ విశ్వాసులకు గుర్తు చేస్తున్న అనేక ప్రారంభ స్థలాలలో నేటికీ జరుగుతున్నది. హోండూరాస్‌లో ఇరినా స్వానుభవము మరియు నా తండ్రిగారి వ్రాతలతో కూడిన ఈ సంకలనము మీరు ప్రభువు యొక్క కొత్త పనిలో పాలిభాగస్థులై యుండగా మీకు ఉపయుక్తంగా ఉండాలన్నది నా ప్రార్థన.

యాని పేటర్‌సన్ థీయెస్సెన్,

ఓయాక్సాకా, మెక్సికో.

# పీఠిక

నేను, నా భార్య దెబోరా 1980లలో శ్రీ జార్జిపేటర్‌సన్ మరియు శ్రీమతి డెన్నీపేటర్‌సన్ దంపతుల పర్యవేక్షణలో తర్ఫీదు జేయబడటం పట్ల కృతజ్ఞులం వారియొక్క ప్రేమ మరియు స్నేహభావాలను మేమెన్నటికీ మరచిపోలేము. ప్రభువు హొండూరాస్ పల్లె ప్రాంతాల్లో ఒక ప్రామాణికమైన సంఘస్థాపనా ఉద్యమాన్ని లేవనెత్తుతుండగా; నాకు తర్ఫీతునిచ్చిన జార్జిపేటర్‌సన్ గార్కి నేను ప్రత్యేకించి ఎంతో ఋణపడి ఉన్నాను.

పేటర్‌సన్ దంపతులు ఉత్తర హొండూరాస్‌లో 1980 దశకం వరకు ఇంచుమించు 20 సం॥లు సేవ చేశారు. అచ్చట క్రొత్త సంఘాల పుట్టుక ఉద్యమంలో వీరు ముఖ్య సాధనాలుగా ఉన్నారు. అప్పటి నుండి జార్జిగారు ప్రపంచమంతటా ఈ ఉద్యమమును గూర్చి సంప్రదింపులు జరుపుతూనే ఉన్నారు. నేను, నా భార్య మా చిన్న కుమార్తెతోపాటు 1990లో హొండూరాస్‌కి తరలి వెళ్ళినప్పుడు మా మిషన్ బోర్డువారు "పేటర్‌సన్‌గారి విధానాన్ని" వేరొక ప్రాంతంలో అన్వయించమని మమ్మల్ని సవాలు చేశారు. కాబట్టి మేము పశ్చిమ హొండూరాస్ ప్రాంతానికి మా మకాం మార్చాము. ప్రభువు కృపతో అచ్చట ప్రకంపనలు కలిగించిన క్రొత్త సంఘాల ఉద్యమాన్ని లేవనెత్తారు.

ఈ పుస్తకమును గూర్చిన ఆలోచన సేవలో కష్టసాధ్యంగా ఉన్న కొన్ని అంశాలను గురించి జార్జిగారితో యథాలాపంగా సంభాషిస్తున్నప్పుడు నాకు కలిగింది. ఆయన చెబుతున్న విషయాల్ని గబగబా నేను వ్రాసుకొంటున్న తరుణంలో "ఈ విషయాల్ని పుస్తక రూపంలో ఎందుకు వ్రాయకూడదు?" అన్న ప్రశ్న నామదిలో మెదిలింది. ఒక దశాబ్దం కంటే ఎక్కువ కాలం జార్జిగారి ఆలోచనలను పశ్చిమ హొండూరాస్‌లో అమలు చేసిన తరువాత చివరికి ఎలాగైతేనేం ఇప్పటికి ఆయన ఆలోచనలతో ఎక్కువ భాగాన్ని ఈ పుస్తక రూపంలో వెలుగులోనికి తేగలిగాను. ఇదేదో ఒక వ్యక్తి యొక్క వేదాంత ధోరణులను వెలిబుచ్చడం కాదుగాని, పునరుత్పత్తి చేయగల పాస్టరల్ ట్రైనింగ్ కొరకు ఒక శక్తివంతమైన బైబిల్ సిద్ధాంతమును సవిస్తరముగా తెలియజేయుటకు చేసిన ప్రయత్నమే.

ఈ సంకలనాన్ని సిద్ధపరచుటలో నేనెంతో ఆనందించాను ఇది మిషనెరీ పని కొరకైన నా విధానమును అద్భుతంగా ఉత్తేజపరిచేది, పరిష్కృతిపరిచేదని నిరూపించబడినది. దీనిని నేను ఏదో చదివి వదిలివేసే సిద్ధాంత పుస్తకంగా కాక క్రాస్ కల్చరల్ మినిస్ట్రీలో ప్రయోగాత్మకమైనదిగా ఈ గైడ్‌లైన్స్‌ను సమర్పిస్తున్నాను. ఈ క్రియాశీలకమైన గైడ్‌లైన్స్ చల్లని తరగతి గదుల్లో రూపుదిద్దుకొన్నవికాదు గాని మిషన్ ఫీల్డులో పేటర్‌సన్‌గారు మరియు ఇతరులచే ప్రయోగాత్మకమైన సుత్తి దెబ్బల్లో నుండి రూపుదిద్దుకొన్నది. దీనిలోని అనేకాంశాలు హొండూరాస్‌లోనే కాక ప్రపంచమంతట అనేక ప్రాంతాల్లో వందలాది మంది సేవకులచేత వాడబడి ఋజువుపర్చబడినాయి. ఈ పుస్తకము యొక్క పాఠ్యప్రణాళిక సంఘస్థాపన ఉద్యమాలు ఉనికిలోనికి తేవడానికి ఉద్దేశించిన 'ప్రారంభం నుండి ముగింపు వరకు' (Start-to-finish) అను క్రమంలో ఉన్నది కాని అక్షరాలా క్రమాన్నే అనుసరించడానికి ప్రయత్నించరాదు. జ్ఞానముగల సంఘ స్థాపకులు పరిశుద్ధాత్మ యొక్క నడిపింపును వెదకుచూ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరిస్తారు. ఈ గైడ్‌లైన్స్ విస్తృతంగా

ఉన్న వ్యత్యాసమైన పరిస్థితుల మధ్య అపరిపూర్ణమైన ప్రజలకు అమలు పర్చదగిన సామాన్యంశమైన ఆలోచనలు మాత్రమేనని ఒప్పుకొనుచున్నాను. దీనిలో వాడబడిన కొన్ని పద ప్రయోగములు అస్సలు ఆలోచనకు ధీటైనవి కాదు.

గంటల కొద్దీ తన సమయమును వెచ్చించి, ఈ అంశాలను ప్రచురణ యోగ్యంగా మలచిన జార్జి పేటర్‌సన్‌గార్కి అనేక కృతజ్ఞతలు. వీటిని ఎడిట్ చేయడంలోనూ, టైప్ సెట్టింగ్‌ను సిద్ధపర్చడంలోనూ సహాయమందించిన గేలెన్ కుర్రాగార్కి కూడా నా హృదయపూర్వక అభినందనలు చివరిగా జార్జి పేటర్‌సన్‌గారు వ్రాసిన "సంఘ విస్తరణా మార్గదర్శిని" అను పుస్తకమును చదివినవారికి 'మాట్లాడే పక్షులు' సుపరిచితమే! అవి ఈ పుస్తకంలోను ఉపయోగించుకోబడ్డాయి.

మీరు ఈ వాక్యనుసారమైన సత్యములను అతి త్వరితంగా పంటకోసం పరిపక్వమవుతున్న మందలను సమకూర్చకొనుటకు అన్వయించు కొనుచుండగా, మీరు ప్రోత్సాహమును, సహాయమును మరియు సమయానుసారమైన అంతర్‌దృష్టిని పొందునట్లుగా నా హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నాను. కొత్త యజమానుడైన ప్రభువు ఈ గొప్ప పనికి మీరు తర్బీతు నివ్వబోయే పనివారలను లేపి, శక్తితో నింపునుగాక!

ప్యాట్రిక్ ఓ కొన్నార్,
సైగేట్‌పెర్, హోండూరాస్

# గ్రంథకర్త గురించి

ఓ.కొన్నర్ మరియు ప్యాటర్‌సన్ గారు 2005 మార్చిలో ఢిల్లీలో దిగిన ఫొటో

O'Connor and Patterson in New Delhi, March 2005



జార్జి ప్యాటర్‌సన్ గారు మరియు వారి భార్య డెన్నా గారు 1960వ సంవత్సరము నుండి వేరే వేరు సంస్కృతుల మధ్య పనిచేయుచున్నారు. 20 సంవత్సరములకు పైగా ఉత్తర హోండరస్ ప్రాంతములో చేస్తూ ఎన్నో సంఘములను స్థాపించి నాయకులను సిద్ధపరచినారు. నాయకులకు వేదాంత విద్యనిస్తూ కరస్పాండెన్స్ ద్వారా సువార్తను అందించెను (TEEE). 1980వ సంవత్సరము నుండి అంతర్జాతీయంగా అనేక సువార్తికలను తర్ఫీదు చేస్తూ, సంఘస్థాపన ఉజ్జీవములకు పునాది వేసెను.

చర్చి మల్టిప్లికేషన్ గైడ్ మరియు ట్రైన్ & మల్టిప్లై మరియు ఒబియన్ – ఓరియంటెడ్ ఎడ్యుకేషన్ అను పుస్తకములను రచించెను. అంత మాత్రమేకాక పౌలు–తిమోతిల స్టడీస్, మరియు మెంటర్ న్యూస్ లెటర్స్ లకు సహగ్రంథకర్తగా ఉంటున్నారు. ప్యాటర్‌సన్‌గారు ప్రస్తుతము ఫ్లోరిడాలోని సెబిలెంగ్‌లో నివాసముంటున్నారు.

పాట్రిక్ ఓ.కాన్నర్ గారు మరియు తన భార్య దెబోరా ఎంతో భారము కలిగి 1989 నుండి అనేక మిషనరీలను తర్ఫీదు చేస్తూ ప్రస్తుతము హోండూరస్ ప్రాంతములో పరిచర్య చేస్తున్నారు. ఈయన హౌస్టన్ విశ్వవిద్యాలయములో డిగ్రీ చదువుచున్నప్పుడు రక్షణ పొందినారు. మూడి బైబిల్ ఇనిస్టిట్యూట్‌లో ఎమడివ సంఘస్థాపన డిగ్రీ పొంది వెస్టన్ సెమినరీలో డిమిస్ పట్టాను పొందినారు. ఈయన వైట్ అనుటు హార్వెస్ట్ అండ్ క్రాసింగ్ ద లైన్ పుస్తకమును రచించినారు. ఇప్పుడు ఈయన ప్రిపరేషన్ బై లిలుబలైజేషన్ అను పాస్టర్ల తర్ఫీదు యొక్క మేన్యువల్ తయారు చేసిరి. వాటిని ఉచితముగా <http:// preparationmorilization.us> అను వెబ్‌సైట్ నుండి పొందవచ్చును. లేక reproducible pasto-ral training@yahoo.com కు కూడ వ్రాసి పొందవచ్చును.

# విషయ సూచిక


| | |
|---|---|
| గుర్తులు మరియు పట్టిక | vi |
| మార్గదర్శక సూత్రములు | vii |
| ముందుమాట | ix |
| కుమార్తె యొక్క సాక్ష్యము | x |
| పీఠిక | xii |
| అధ్యాయము | |
| 1) క్రొత్త మందలను సమకూర్చుట | 1 |
| 2) ఆరోగ్యకరమైన, ఆనందకరమైన శరీర జీవితమును అభివృద్ధి పరచుము | 77 |
| 3) మందలను విస్తరింపనియ్యుడి | 127 |
| 4) యేసు మార్గములో నాయకులను సిద్ధపరచుము | 173 |
| 5) వెలుగు దండమును అందించుడి | 230 |
| అనుబంధము - రెండు శిక్షణా పాఠ్యప్రణాళిక | 242 |
| ఇతర గ్రంథముల ఉత్పత్తి (బిబ్లియోగ్రఫీ) | 244 |
| గ్రంథకర్త గురించి | 248 |

# అధ్యాయము - I

# అధ్యాయము - 2

# అధ్యాయము - 3

# అధ్యాయము - 4

# అధ్యాయము - 5

# పునరుత్పాదక కాపరత్వ తర్ఫీదు

## జార్జి ప్యాటర్‌సన్ గారి బోధనల నుండి సంఘస్థాపనకు కావలసిన మార్గదర్శక సూత్రములు

ప్యాట్రిక్ ఓ కొన్నార్

# పునరుత్పాదక కాపరత్వ తర్ఫీదు

## జార్జి ప్యాటర్‌సన్ గారి బోధనల నుండి సంఘస్థాపనకు  కావలసిన మార్గదర్శక సూత్రములు

ప్యాట్రిక్ ఓ కొన్నార్